RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జులై : 12 శనివారం సంపుటి : 29 సంచిక : 159



## మల్లయ్య సేవలో మంత్రి, ఎమ్మెల్యేలు

2లో

# 151 సీట్లు ఇస్తే జగన్ తాడేపల్లి ప్యాలెస్ లో నిద్రపోయాడు

- 11 సీట్లు ఇస్తే నెలకోసారి బయటకు వస్తున్నాడు
- ఒక్క సీటు కూడా ఇవ్వకపోతే ప్రజల మధ్య తిరుగుతాడు
- కూటమి ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది
- 75 ఏళ్లలో విద్యుత్ కు నోచుకోని ప్రాంతాలకూ కరెంట్ సరఫరా అందించాం
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్





2లో

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (జూలై 11): 2019 సాధారణ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి 151 సీట్లు ఇస్తే... ఐదేళ్ల పాటు తాడేపల్లి ప్యాలెస్ లోనే ఉన్నారని, గత ఎన్నికల్లో 11 సీట్లు ఇస్తే నెలకు ఒకసారి ప్రజల మధ్యకు వస్తున్నాడని, వచ్చే ఎన్నికల్లో ఒక్క సీటు కూడా ఇవ్వకపోతే ప్రజల మధ్యే ఉంటాడని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఎద్దేవా చేశారు. యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలో శుక్రవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు, ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పుల్లల చెరువు మండలం, ఐ.టి. వరంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులు అర్పించారు. అనంతరం 33/11 కేవీ సబ్ స్టేషన్ కు మంత్రి భూమిపూజ చేశారు. ఐ.టి. వరంలో ఇంటింటి ప్రచారం చేసి... సంవత్సరకాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల వివరాలున్న కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వ హామీల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమపథకాల ఫలాలను అందుకుంటున్న లబ్ధిదారులతో మంత్రి గొట్టిపాటి ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హులందరికీ సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో

# జైల్లో ఉన్న కార్యకర్తలకు ధైర్యం చెప్పిన మాజీ ఎమ్మెల్యే అన్నా




అగ్ని న్యూస్,దర్శి (జులై 11): గత నెల 11వ తేదీన పొగాకు రైతులక మద్దతుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పొదిలి పట్టణానికి విచ్చేసిన సందర్భంగా అశేష జనవాహిని చూసి ఓర్వలేని టిడిపి 2లో

# ఆ విఆర్వో రూటే సపరేటు...!

- అడ్డగోలుగా పొజిషన్లు అందజేసిన వైనం...
- కోర్టులో ఉన్న భూములకు సైతం పొజిషన్లు అందజేశారని ఆరోపణలు...
- కొత్తపల్లి,తిరుమలగిరి, కొప్పు కొండ సమీపంలో లక్షలు దిగమింగి పొజిషన్లు అందజేశారని సమాచారం



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (జులై 11): బదిలీల నేపథ్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎర్రగొండపాలెం మండలానికి చెందిన ఒక విఆర్ఓ పనితీరు వివాదాస్పదంగా మారింది. ఆయన బాధ్యతలు స్వీకరించి నాటి నుండి చివరి సమయం కావడంతో అడ్డగోలుగా పొజిషన్ ఇవ్వడం, కోర్టులో ఉన్న భూములకు సైతం 2లో

# మెట్టు కే మండల టిడిపి అధ్యక్ష పీఠం....!



- గూడూరి చూపు ఆయన పైనే...?

అగ్ని న్యూస్,పెద్దారవీడు (జులై 11): యర్రగొండపాలెం తెలుగుదేశం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు కార్యకర్త స్థాయి నుంచి అంచెలంచెలుగా రాష్ట్ర స్థాయికి ఎదిగిన నేత, అలాంటి ఆయనకు పార్టీ కోసం ఎవరు కష్ట పడుతున్నారో , ఎవరు మాటలు చెప్పు రాజకీయాలు చేస్తున్నారో తెలియనిది కాదు. 8లో

## మల్లయ్య సేవలో మంత్రి, ఎమ్మెల్యేలు

మొదటి పేజి తరువాయి ...

అగ్ని న్యూస్, శ్రీశైలం (జులై 11): శ్రీశైలంలో వెలసిన జ్యోతిర్లింగం మల్లిఖార్జున స్వామి వారిని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి లు శుక్రవారం దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు, దేవస్థాన సిబ్బంది, అధికారులు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శేష వస్త్రాలు అందచేశారు. తీర్థప్రసాదాలు అందచేశారు.

## ఆ విఆర్వో రూటే సపరేటు...!

మొదటి పేజి తరువాయి ...

పొజిషన్లు ఇవ్వడం ఆయన పనితీరుకు అద్దం పడుతుంది.పట్టణ శివార్లలోని కొత్తపల్లి ప్రాంతంలో దశాబ్దాల నుండి ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొనడానికి కొందరు శాయ శక్తుల కృషి చేశారు. అది ప్రభుత్వ భూమి కావడంతో ఏ ఒక్కరు అందుకు అంగీకారం తెలపలేదు. కొత్తపల్లి ప్రాంతంలో ఉన్న 144 సర్వే నెంబర్ లో గతంలో పలువురు ఆ భూమిని ఆక్రమించుకొనటానికి శాయశక్తుల కృషి చేశారు కానీ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆ విఆర్ఓ మాత్రం ముడుపుల మత్తులో తలొగ్గి ఆ భూములను ఇతరులకు ధారాదత్తం చేశారు. ఒక్కొక్కరి వద్ద నుండి పెద్ద మొత్తంలో నగదు వసూలు చేసుకుని మరి ఆ భూములను వారికి అందజేశారని ఆరోపణలు ఉన్నాయి. అలాగే పట్టణంలోని శివారు ప్రాంతంలో గల తిరుమలగిరి కాలనీలో కొప్పుకొండ సమీప ప్రాంతంలో మరికొందరికి భూములకు అక్రమంగా పట్టాలు అందజేశారని వార్తలు వినపడుతున్నాయి. ఆ భూములకు సైతం అధికారి నగదు దిగమింగి మరి స్థానిక కార్యాలయంలో బాధ్యతలు నిర్వహిస్తున్న కొందరు క్రింది స్థాయి ఉద్యోగులను అడ్డుపెట్టుకుని పట్టాలు మంజూరు చేసి ఉన్నారని సమాచారం. ముఖ్యంగా తిరుమలగిరి కాలనీలో దశాబ్ద కాలంగా ఇతరుల ఆధీనంలో ఉన్న భూములకు కోర్టు, కలెక్టర్ ఆదేశాలు జారీ చేసిన భూములకు సైతం ఆ అధికారి పొజిషన్లో అందజేసి తాను లబ్ధి పొంది కార్యాలయ పనితీరును విమర్శలకు గురి చేశారని వార్తలు వినిపిస్తున్నాయి. బాధ్యతలుస్వీకరించిన ఆ వీఆర్వో పనితీరు మొదటి నుండి వివాదాస్పదంగా నే మారింది. ఆయన బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి పిల్లల సర్టిఫికెట్లకు సైతం నగదు వసూలు చేసుకొనడం కార్యాలయంలో బాధ్యులుగా ఉన్న క్రింది సాయి ఉద్యోగులను అడ్డుపెట్టుకొని వారిద్వారా ముడుపులను స్వీకరించడం కొత్తపల్లి తిరుమలగిరి కాలనీలో కూడా వారి ద్వారానే అక్రమాలకు పాల్పడ్డారని వార్తలు పట్టణంలో వినిపిస్తున్నాయి. ఈ విషయమై ఆయనను సంప్రదించగా అది గతంలో జరిగిందని తెలియజేయడం విశేషం. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ప్రభుత్వ భూములను అక్రమంగా ముఖ్యంగా కోర్టు ఆదేశాలు చేసిన భూములకు సైతం నకిలీ పొజిషన్లో అందజేసిన ఈ అధికారిపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజానీకం కోరుతున్నారు.మరి అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాలి
.

## జైల్లో ఉన్న కార్యకర్తలకు ధైర్యం చెప్పిన మాజి ఎమ్మెల్యే అన్నా

మొదటి పేజి తరువాయి ...

వైసిపి కార్యకర్తలపై అన్యాయంగా అక్రమ కేసులు పెట్టి జైలులో ఉంచింది. ఈ సందర్భంగా శుక్రవారం దర్శి సబ్‌జైల్లో ఉన్న కార్యకర్తలను గిద్దలూరు మాజి శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు పరామర్శించి ధైర్యం చెప్పారు. అన్నా రాంబాబువెంట పలువురు వైసీపీ నాయకులు ఉన్నారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం


## 151 సీట్లు ఇస్తే జగన్ తాడేపల్లి ప్యాలెస్ లో నిద్రపోయాడు

మొదటి పేజి తరువాయి ...

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నీ అమలవుతాయని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలు ఏడాదిగా అమలు చేస్తున్నామని తెలిపారు. పెన్షన్లను పెంచడంతో పాటు దీపం పథకం కింద మహిళలకు ఉచిత గ్యాస్ ఇచ్చామని, ఇంట్లో ఉన్న విద్యార్థులందరికీ తల్లికి వందనం కింద రూ.13000 తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. 67 లక్షల మందికి తల్లికి వందనం పథకంలో భాగంగా ఒకే రోజు రూ.10,000 కోట్లు జమ చేయడం దేశంలోనే ఒక రికార్డు అన్నారు. ఆగస్ట్ నుంచి మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యాన్నీ కల్పిస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు.స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాల తరువాత కూడా ఇంకా విద్యుత్ లేని తండా వాసులకు, ఎస్టీ కాలనీలకు కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తరువాత కరెంట్ అందించామని మంత్రి తెలిపారు. అదే విధంగా టైగర్ రిజర్వ్ ప్రాంతాల్లో కూడా సోలార్, బ్యాటరీ స్టోరేజ్ ద్వారా విద్యుత్ ను అందుబాటులోకి తీసుకు వచ్చామని చెప్పారు.ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఉన్న 12 ఎమ్మెల్యే సీట్లలో ఈసారి కూటమి అభ్యర్థులే విజయం సాధించాలని మంత్రి గొట్టిపాటి పిలుపు నిచ్చారు.తాము అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నామని.... వైసీపీ నేతలు అరాచకమే ధ్యేయంగా పని చేస్తున్నారని తెలిపారు. 175 సీట్లు గెలుస్తామని జగన్ చెప్పిన మోసపు మాటల్ని నమ్మి ఎంతో మంది పందేలు కట్టి ప్రాణాలు కోల్పోయారన్నారు. అటువంటి వారికి విగ్రహాలు పెడుతూ కారు కింద మనుష్యుల్ని తొక్కించుకుంటూ వెళ్లడమే జగన్ చేసే అభివృద్ధి అని మంత్రి గొట్టిపాటి మండిపడ్డారు. ఇటువంటి అరాచక శక్తుల్ని ప్రోత్సహించాలో వద్దో ప్రజలే తేల్చుకోవాలన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటే ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. సంవత్సరకాలంలో జరిగిన అభివృద్ధిని ప్రజలు కూడా గమనించాలని కోరారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే ఒక సబ్ స్టేషన్ కు శంకు స్థాపన చేశామని, వచ్చే ఐదు నెలల్లో దీనిని అందుబాటులోకి తెస్తామన్నారు. అదే విధంగా రైతులకు వ్యవసాయంలో విద్యుత్ ఇబ్బందులు లేకుండా మరో రెండు సబ్ స్టేషన్లను కూడా ఏర్పాటు చేస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గాన్ని నా సొంత నియోజకవర్గంలా అభివృద్ధి చేస్తానని అన్ని విధాలా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం ఇన్చార్జ్ ఎరిక్షన్ బాబు, దర్శి ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మీతో పాటు పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఎస్సి,ఎస్టీ,మత్స్యకార పల్లెల్లో బాలవికాస్ కేంద్రాలు ఏర్పాటు అభినందనీయం





సర్పంచ్ అరుణబాయి

అగ్నిన్యూస్,యరగొండపాలెం(జులై11): ఎస్సి,ఎస్టీ,మత్స్య కార పల్లెల్లో దేవాలయాలు నిర్మించడం,దూపదీప నైవేద్యం కోసం అర్చకులను,సంస్కారం కోసం బాలవికాస్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్న సమరసత సేవా ఫౌండేషన్ సేవలు అభినందనీయం అని యరగొండపాలెం సర్పంచ్ రామావత్ అరుణ బాయ్ కొనియాడారు.స్థానిక తిరుమలగిరి చెంచుకాలనీలో టిటిడి సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మాణం చేసిన రామాలయం నందు ఏర్పాటు చేసిన బాలవికాస్ కేంద్రం ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆమె మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా దేవాలయం కేంద్రంగా పలు రకాల అధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా హిందువుల్లో చైతన్యం కలిగించడం మంచి శుభపరిణామం అన్నారు.ఆ సంస్థ జిల్లా కన్వీనర్పానుగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ మన దేవాలయంలో ప్రతిరోజూ సాయంత్రం రెండు గంటలపాటు జరిగే బాలవికాస్ కేంద్రాల ద్వారా విద్యార్థి,విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం, ఆటలాడించడం,వివిధ రకాల కళల ద్వారా సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను అలవాటు చేయడం జరుగుతుందని మీ పిల్లలందరిని బాలవికాస్ కేంద్రానికి పంపించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆదివారం పిల్లలను ఆటలు అడించడం వలన శారీరక దృఢత్వం,మానసిక ఉల్లాసం కలిగి ఆరోగ్యంగా ఉంటారని, వ్యకగత, పరిసరాల పరిశుభ్రతలపై పలురకాల సూచనలు చేశారు.ఈ కార్యక్రమం అనంతరం కొప్పుకొండ వెంకటేశ్వర స్వామి దేవాలయం కమిటీ సభ్యులు పాల్గొన్న 40 మంది విద్యార్థిని విద్యార్థులకు పలకలు,బలపాలు,చాక్ లెట్స్ పంపిణి చేశారు.అందరూ కలిసి దేవాలయం లో సామూహిక హారతి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మప్రచారక్ రమణయ్య, మండల కన్వీనర్ రాజయ్య, భాగ్యలక్ష్మి, మాతాజీ సావిత్రి, ఏడుకొండలు, రామచంద్రయ్య, వెంకటస్వామి, సుబ్బారావు, శివకృష్ణ, రమణారావు, శ్రీను, కృష్ణ, భాగ్యరావు, శివయ్య, దేవాలయ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

RK అగ్నిన్యూస్ The Power Of Truth



## బి ఎల్ ఓ లకు ఎన్నికల జాబితా నిర్వహణపై శిక్షణ కార్యక్రమం




అగ్నిన్యూస్,మార్కాపురం(జులై11):రాష్ట్రవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బూత్ లెవెల్ అధికారులకు ఎన్నికల జాబితా నిర్వహణ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక తహసిల్దారు కార్యాలయంలో ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి అధ్యక్షతన బి ఎల్ ఓ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బూత్ లెవెల్ అధికారులకు వారి యొక్క విధుల పట్ల అశ్రద్ధ వహించరాదని ,ఇంటింటికి తిరిగి ఓటర్ల యొక్క వివరాలు ఆయా పోలింగ్ కేంద్రాలలో నమోదయి ఉన్నవో లేవో సరి చూసుకోవాలని సూచించారు. మరణించిన ఓటర్లను గుర్తించాలని పోలింగ్ పరిధిలో ఉన్నటువంటి ఓటర్లందరూ ఆ పోలింగ్ కేంద్రంలో ని జాబితాలోకి తప్పకుండా నమోదు చేసుకొని పటిష్టమైన ఓటరు జాబితా తయారు చేయాలని సూచించారు. మార్కాపురం మండల పరిధిలో 109 పోలింగ్ కేంద్రాలు ఉండగా వాటిలో 14 పోలింగ్ కేంద్రాలు 1200 మంది ఓటర్లకు పైగా ఉన్నందున, ఆ పోలింగ్ కేంద్రాలను రెండు పోలింగ్ కేంద్రాలుగా విభజించడం జరుగుతుందని తెలిపారు. నూతనముగా ఏర్పడుతున్న పోలింగ్ కేంద్రాలకు నూతన ప్రభుత్వ భవనాలను గుర్తించాలని ఆదేశించారు. ఈ శిక్షణా కేంద్రంలో పాల్గొన్న బూత్ లెవెల్ అధికారులకు వర్చువల్ ఎగ్జామినేషన్ నిర్వహించారు. అనంతరం శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న వారికి తహసిల్దార్ చేతుల మీదుగా పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కే చిరంజీవి, మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు, డిప్యూటీ తహసిల్దార్, ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దారు, సిబ్బంది పాల్గొన్నారు.

## కంభం పోలీస్ స్టేషన్ వద్ద లక్షిత్ బంధువుల ఆందోళన



అగ్నిన్యూస్,కంభం(జులై11): మండలంలోని లింగోజిపల్లిలో లక్షిత్ మృతి పై బంధువులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియకుండా అడవిలో బాలుడు మృతి చెందినట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు సమాచారం ఇచ్చారని బంధువులు మండిపడ్డారు. వెంటనే దర్యాప్తు చేపట్టి తమకు న్యాయం చేయాలని కంభం పోలీస్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగారు. వారికి పోలీసులు సర్ది చెప్పారు.

## ఉద్యోగుల పక్షాన నిలబడిన ఏకైక యూనియన్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్




అగ్నిన్యూస్,మార్కాపురం(జూలై11): డిపో వద్ద ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ 74వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంను ఉద్దేశించి జోనల్ సహాయ కార్యదర్శి శాస్త్రి మాట్లాడుతూ 1952 వ సంవత్సరం జూలై 11న ఆవిర్భవించిన ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ 74 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. 74 సంవత్సరాల కాలంలో నిర్మాణాన్ని యూనియన్ బలోపేతం చేస్తూ సంస్థను కాపాడుకుంటూ కార్మికులకు ఉద్యోగులకు అనేక సంక్షేమ పథకాలు కలుగజేసి వారి హక్కులను రక్షిస్తూ పోరాటాలు చేసిన యూనియన్ ఎంప్లాయిస్ యూనియన్. రాష్ట్ర ప్రభుత్వం ఆఇస్టు నుండి ప్రవేశపెట్టబోతున్న మహిళలకు ఉచిత ప్రయాణం పై సిబ్బంది కొరతగా ఉన్నందున వెంటనే 10,000 మంది డ్రైవరు కండక్టర్ల నియామకం చేపట్టాలని,సంస్థలోని ఉద్యోగులకు వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని కోరినారు. జిల్లా ఉపాధ్యక్షులు జనార్దన్ రావు మాట్లాడుతూ డిపోలో అక్రమ సస్పెండ్లు పెరిగాయని భవిష్యత్తులో వీటిపై కార్యాచరణ తయారు చేస్తామని తెలిపారు. జిల్లా సహాయ కార్యదర్శి శేఖర్ నాయుడు మాట్లాడుతూ గ్యారేజ్ ఉద్యోగులకు పని భారం పెరిగిందని రిక్రూట్మెంట్ జరగాలని తెలిపినారు. గ్యారేజీ కార్యదర్శి మోహన్ రావు మాట్లాడుతూ స్క్రాప్ అయి కాలం తీరిన బస్సులకు సంబంధంలేని మెకానిక్ లకు పనిష్మెంట్లు యం ఎఫ్ ఇవ్వడం సరైన పద్ధతి కాదని తెలిపినారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు, నాని, కోశాధికారి రెహమత్, అప్సర్, ఏడీసీ వెంకటేశ్వర్లు, లింగిశెట్టి వెంకటేశ్వర్లు, మాతయ్య, చిన్న బాష ల తో పాటుగా అత్యధిక మంది పాల్గొని జయప్రదం చేశారు.

## ఖచ్చితమైన డిజిటల్ క్రాప్ సర్వే, విధి విధానాలపై వీఆర్వోలు, విఏఏలకు అవగాహన



అగ్నిన్యూస్,మార్కాపురం(జులై11): మండల తహసిల్దార్ కార్యాలయం నందు ఖరీఫ్ 2025 ఈ పంట డిజిటల్ క్రాప్ సర్వే మరింత ఖచ్చితంగా పారదర్శకంగా ఉండేలా మార్గదర్శకాలు, విధి విధానాలు అమల్లోకి తీసుకొని రావడం జరిగినది. దీనిపై శుక్రవారం వీఆర్వోలు విఏఏలకు అవగాహన శిక్షణ కార్యక్రమం మండల తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారిని విధివిధానాల గురించి వివరించడం జరిగినది. మండల తహసిల్దార్ మాట్లాడుతూ పొలం గట్ల మీద ఉన్న చెట్లు, సాగు చేసిన పంట సర్వే నూతన విధానంను అమల్లోకి తేవడం అయినది. వ్యవసాయేతర భూములు, ప్రభుత్వ భూములు తొలగింపు, పంట వేయని బీడు భూములు నూతన వర్గీకరణ, అభ్యంతర భూములలో పంట సర్వే నమోదు చేయరాదని తెలిపారు. పంట ఉన్న లేకపోయినా వంద శాతం పంట నమోదు తప్పనిసరిగా చేయవలెననీ తెలిపారు. రైతు సాగు చేసిన పంట, రకం మాత్రమే నమోదు చేయాలనీ గత సంవత్సరం బహు వార్షిక, ద్వివర్షిక పంటలు ఫార్వర్డ్ ఆప్షన్ ఖరీఫ్ 2025 నుండి రద్దు చేయడం జరిగింది. ప్రతి ఫీల్డ్ సర్వే చేసి అనుమతించబడిన 20 మీటర్ల జియో ఫెన్సింగ్ లో ఫోటో తీయవలెను. లంక, ఏ పి ఐ ఐ సి వంటి భూముల్లో సాగు చేసిన పంటల సర్వే, నమోదు జాయింట్ కలెక్టర్ అనుమతి తర్వాతనే ఈ పంట నమోదు చేయవలెను. అదేవిధంగా తప్పుగా విస్తీర్ణం నమోదు చేసిన తప్పు పంట మరియు వెరైటీ నమోదు చేసిన, 100% ఈ పంట నమోదు చేయకపోయినా తీవ్రంగా పరిగణలోకి తీసుకొని చర్యలు తీసుకోబడును అని సూచించారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో అధికారులందరూ ఈ పంట నమోదు ప్రక్రియలో పాటించవలసిన నియమాల గురించి తెలిపి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం మండల తహసిల్దార్ చిరంజీవి, ఉప తహసిల్దార్ శ్రీనివాసులు, వ్యవసాయ అధికారిని బుజ్జి బాయ్, ఉద్యానవన అధికారి రమేష్ మార్కాపురం మండల వీఆర్వోలు, రైతు సేవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు..

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## వ్యక్తిగత సమాచారం ఎంతో గోప్యంగా ఉంచాలి




అగ్నిన్యూస్,మార్కాపురం(జులై11): వ్యకగత సమాచారం ఎంతో గోప్యంగా ఉంచాలని సిమ్ కంపెనీలకు సీ.ఐ. సుబ్బారావు హెచ్చరించారు.వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ ఇవ్వకూడదని మార్కాపురం సీఐ సుబ్బారావు సూచించారు. పట్టణంలోని జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ మధ్యకాలంలో ఆన్లైన్ మోసాలు ఎక్కువై పోయాయని చెప్పారు. ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు.



## ఘనంగా సాయినాధుని రధోత్సవం



అగ్నిన్యూస్,మార్కాపురం(జులై11): గురు పౌర్ణమి వేడుకలలో భాగముగా శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం, మార్కాపురం నందు చివరి రోజున బాబా రధోత్సవ కార్యక్రమం పట్టణ పురవీధులలో మేళతాళాలు, భక్తి గీతాలు, కోలాటల విన్యాసాలతో అంగరంగ వైభవముగా నిర్వహించడం జరిగింది.శాశ్వత ఉభయదారులైన రామడుగు రమేష్, నాగ గోపి కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మందిరం అధ్యక్షులు పేరం సత్య నారాయణ, కార్యదర్శి గోపాలుని హరి హర రావు,కోశాధికారి నాగరాజు కమిటీ సభ్యులు, మహిళ సంఘ సభ్యులు, యవజన సేవ సంఘ సభ్యులు సాయి భక్తులు కలిసి కార్యక్రమం ను అత్యంత వైభవముగా నిర్వహించారు

.

## విద్యార్థులకు మాదక ద్రవ్యాలు ... సైబర్ నేరాల పై విస్తృత అవగాహన




అగ్నిన్యూస్,మార్కాపురం(జులై11): జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ ఆదేశాల మేరకు మార్కాపూర్ లోని కమల హై స్కూల్ నందుప్రభుత్వం శుక్రవారం సి ఐ సుబ్బారావు, మార్కాపురం రూరల్, పట్టణ ఎస్ ఐ ల ఆధ్వర్యంలో స్కూల్ లోని విద్యార్థులకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్, లైంగిక వేధింపులు, మాదక ద్రవ్యాల వినియోగం వలన జరిగే అనార్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలపై మరియు డయల్ 100/112 సేవల గురించి అవగాహన కల్పించడం జరిగింది.ముఖ్యంగా విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మధ్య తేడా తెలుసుకోవడం మరియు స్వీయ రక్షణ, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో జరిగే మోసలపట్ల మరియు చట్టాలపై, ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు/మహిళలు/యువత ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి కూడా అవగాహన కల్పించారు. బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. పిల్లలు స్మార్ట్ ఫోన్లలో సోషల్ మీడియా వినియోగిస్తున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరణ ఇచ్చారు. ఫేక్ ఎస్ఎంఎస్లు, ఓటీపీ మోసాలు, బ్యాంకు నుండి అని ఫోన్లు, వాట్సప్‌ల ద్వారా వచ్చే ఫేక్ లింక్స్, ఫేక్ లోన్ యాప్స్, మీ కేవైసీ పెండింగ్ అని జరిగే మోసాలు, డిజిటల్ అరెస్ట్ అనగా పోలీస్, సిబిఐ, వివిధ ఉన్నత శాఖల అధికారులంటూ ఫోన్ చేసి డబ్బులు వసూలు చేయడం వంటి ఇతర సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు ఒకవేళ సైబర్ క్రైమ్ లో బాధితులయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేసి తగిన వివరాలు తెలపాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, విద్య, భవిష్యత్తు గురించి వివరించారు. వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఒకసారి డ్రగ్స్ కేసుల్లో పట్టుబడి పోలీసు రికార్డ్స్ లో పేరు నమోదయ్యితే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని, విద్యార్థులు క్రమ శిక్షణతో బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. మీకు ఎవరికైనా మాదకద్రవ్యాల సంబంధిత కార్యకలాపాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, రహదారులపై హెల్మెట్, సీటు బెల్ట్ ధరించడం, మైనర్ లు వాహనం నడపకూడదని తెలియచేసారు. క్రమశిక్షణతో బాధ్యతగా చదువుకొని మీ యొక్క తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి.విద్యార్థి దశ నుండి మంచి క్రమశిక్షణ కలిగి, చదువుకున్నటువంటి వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ అవగాహన కార్యక్రమంలో తెలియజేశారు.ఏదైనా అత్యవసర సమయంలో పోలీసు వారి సహాయం పొందాలంటే అటువంటి సమయంలో సమీపంలోని పోలీస్ స్టేషన్ కు లేదా డయల్ - 100/112 కు కాల్ చేయడం ద్వారా సత్వర సహాయం అందుతుందని తెలిపారు.




## టీడీపీ నేత భూపాల్ రెడ్డికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ముత్తుముల

అగ్నిన్యూస్,రాచర్ల(జులై11): మండలంలోని ఒద్దులవాగుపల్లె గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మాజీ సర్పంచ్, టీడీపీ నాయకులు అన్నపురెడ్డి భూపాల్ రెడ్డి మృతి చెందారు. వారి మృతి పట్ల గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, ఒద్దులవాగుపల్లె గ్రామానికి చేరుకొని వారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. భూపాల్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటని వారి కుటుంబానికి పార్టీ అన్నీ విధాలుగా అండగా ఉంటుందన్నారు.. వారితో పాటు పలువురు టీడీపీ నాయకులు నివాళులు అర్పించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# చట్టాన్ని అతిక్రమిస్తే లైసెన్స్ రద్దు



అగ్నిన్యూస్,పెద్దారవీడు(జులై11): మండలంలోని కుంట లో వున్న మూడు విత్తనాల షాపులను శుక్రవారం మండల వ్యవసాయధికారి ఎన్.లక్ష్మీ నారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు.విత్తన, పురుగుమందుల, ఎరువుల చట్టాలకు లోబడి వ్యాపారం చేసుకోవాలని అతిక్రమిస్తే సంభందిత లైసెన్స్ లను రద్దు చేయుటకు సిఫార్స్ చేస్తామని హెచ్చరించారు. రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకొని విత్తనాలని అధిక రేట్లకి అమ్మ రాదని, రైతు కొనుగోలు చేసిన విత్తనాల ప్యాకట్ కి రైతులు అడిగిన, అడగకపోయినా రశీదు తప్పకుండ ఇవ్వాలని ఆదేశించారు. స్టాక్ రిజిస్టర్ లని, బీల్లు పుస్తకాలని, కంపెనీల అనుమతి పత్రాలని తనిఖీ చేశారు.గోడౌన్ లో ఉన్న విత్తనాల ప్యాకెట్లకి, స్టాక్ బుక్ లో ఉన్న వివరాలని సరి చూశారు. నకిలీ విత్తనాల అమ్మినట్లు తెలితే అటువంటి డీలర్ల లైసెన్సులను రద్దు చేయడానికి సిఫారసు చేస్తామని తెలియజేశారు. రైతులు కూడా తక్కువ ధర కి వస్తున్నాయని గ్రామాల్లో రాత్రివేలల్లో జీపులలో వస్తూ అమ్మే వాళ్ల దగ్గర కొనకూడదని తెలిపారు. లైసెన్స్ కలిగిన అధికృత డీలర్ల నుంచి మాత్రమే కొనాలని తెలిపారు. 4 విత్తనాల నమూనాలని తీసి పరీక్ష నిమిత్తం పంపారు.వీరి వెంట వ్యవసాయ విస్తరణ అధికారి ము. సునీల్ నాయక్ పాల్గొన్నారు.

# విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు



అగ్నిన్యూస్,పొదిలి(జులై11): మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు శుక్రవారం విత్తనాలు,ఎరువులు,పురుగుమందులు షాపుని తనిఖీ చేసి విత్తన నమునాలని సేకరంచి పరీక్ష నిమిత్తం లేబరేటరి కి పంపడమైనది. ఎరువులు, విత్తనాలు పురుగు మందులను, విత్తనాలు ఎరువులు రైతులకి అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏవో దేవిరెడ్డి శ్రీనివాసులు విత్తన దుకాణ యజమానులను హెచ్చరించారు. రైతులకు కొనుగోలు చేసే ఎరువులు, పురుగు మందులు, విత్తనాలకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని స్పష్టంగా తెలియజేశారు.కొనుగోలు మరియు అమ్మకాల కు సంబంచిన అన్ని రకాల ఫారం లు అందుబాటులో ఉంచుకొని మాత్రమే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు రైతులకి విక్రయించాలని అలా చేయని యెడల సంబందించిన దుకాణం లైసెన్ను రద్దుచేస్తామని హెచ్చరించారు ప్రతి షాపులో ధరల పట్టిక, స్టాక్ బోర్డు రైతుల%శీ%దరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# మిర్జపేట లో రెవిన్యూ గ్రామ సభ



అగ్నిన్యూస్,(జులై11): తర్లుపాడు మండలం మిర్జపేట గ్రామం లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తర్లుపాడు తహసీల్దార్ కెకె కిషోర్ కుమార్ శుక్రవారం రెవిన్యూ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రెవిన్యూ సంబందించిన భూ సమస్య లు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే సమస్యలు పరిష్కరిస్తామని, ఐవిఆర్ పాస్ పుస్తకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ అసిస్టెంట్ లక్ష్మి రెడ్డి, వి ఆర్ ఓ వలి, సర్పంచ్ మీరయ్య, పంచాయితీ కార్యదర్శి కాలంగి శ్రీనివాసులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాయింట్ అజమాయిషీ ద్వారా పంట నమోదు



అగ్నిన్యూస్,తర్లుపాడు(జూలై11): మండల కేంద్రమైన తర్లుపాడు మండల తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ కెకె కిషోర్ కుమార్, వ్యవసాయ అధికారి పి జ్యోష్న దేవిక జాయింట్ అజమాయిషీ పై వి ఆర్ ఓ లకు వి ఐ ఓ లకు సమావేసం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కెకె కిషోర్ కుమార్ మాట్లాడుతూ రెవిన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో పంట నమోదు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఇచ్చిన గడువు లోపు పంట నమోదు పూర్తి చేయాలనీ తెలియజేసారు. అనంతరం ఏఓ పి జ్యోష్న దేవిక మాట్లాడుతూ రైతులందరూ పంట నమోదును తప్పక చేయించుకోవాలని, పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని తెలియజేశారు. ప్రతి రైతు పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీనియర్ అసిస్టెంట్ లక్ష్మి రెడ్డి మండలం లోని వి ఆర్ ఓ లు, వి ఐ ఓ లు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

### అసువులు బాసిన చిన్నారి లక్షిత్ కుటుంబ సభ్యులకు

## మాజీ ఎమ్మెల్యే అన్నా పరామర్శ



అగ్నిన్యూస్,కంభం(జులై11): మండలంలోని లింగోజిపల్లి గ్రామంలో 3 ఏళ్ళ వయసున్న చిన్నారి పొదిలి లక్షిత్ 3రోజుల క్రితం అంగన్ వాడి స్కూల్ నుంచి వెళ్లి కనపడక పోగా,నిన్నటి రోజున మృతదేహమై కనిపించడంతో శోక సంద్రంలో మునిగిన ఆ కుటుంబానికి గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే,మార్కాపురం నియోజకవర్గ వై సి పి సమన్వయకర్త అన్నా రాంబాబు శుక్రవారం స్వయంగా వెళ్లి సానుభూతి తెలిపారు.తీరని వేదనతో కుమిలిపోతున్న లక్షిత్ తల్లిని,కుటుంబ సభ్యులను ఓదార్చారు.అణ్యం పుణ్యం ఎరుగని బాలుని అనుమానాస్పద మరణం హృదయాన్ని కలచి వేసిందని ఈ ఘటనపై నిస్పాక్షిక దర్యాప్తు జరగాలన్నారు.




## గ్యాస్ వినియోగం, ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం

అగ్నిన్యూస్,మార్కాపురం(జూలై11): ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అధికారుల సూచన మేరకు మార్కాపురం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సేఫ్టీ క్లినిక్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి అనుమతితో బాలికలకు గ్యాస్ వినియోగం పైన అవగాహన కల్పించారు.పి ఎల్ పి ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ ఇంట్లో ఉన్నటువంటి గ్యాస్ స్టవ్ యొక్క పనితీరు సిలిండర్ కు గ్యాస్ కు ఉండవలసినటువంటి దూరము గ్యాస్ పైపు యొక్క ఆఖరి వినియోగపు తేదీ, అనేక అంశాల మీద వారికి వివరణ ఇవ్వడం జరిగింది.ఎటువంటి పరిస్థితుల్లోనైనా గ్యాస్ స్టవ్ దగ్గర నుంచి గాని సిలిండర్ దగ్గర నుంచి గాని గ్యాస్ వాసన గనక వస్తుంటే వెంటనే మీ మీ డిస్ట్రిబ్యూటర్ల నెంబరు మీకు ఇచ్చినటువంటి గ్యాస్ బుక్ లో ఉంటుందని వారితో సంప్రదించి వెంటనే సమస్యను పరిష్కరించు కోవాలని ఆయన తెలిపారు.గ్యాస్ వినియోగం చేసేటప్పుడు అత్యంత జాగ్రత్తగా ఉండాలని వంటలు అయిన వెంటనే గ్యాస్ బటన్ ఆపడంతో పాటు రెగ్యులేటర్ కూడా ఆఫ్ చేయాలని రాత్రి పూట కచ్చితంగా రెగ్యులేటర్ ను ఆపే ఉంచాలని తద్వారా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు. ఇప్పటికే అందుబాటులో ఉన్నటువంటి మెటల్ సిలిండర్ల స్థానంలో ఇప్పటికే ప్లాస్టిక్ సిలిండర్ల సరఫరా వివిధ కంపెనీలు చేస్తున్నాయని ఆ ప్లాస్టిక్ సిలిండర్ల వల్ల సిలిండర్ పేలిపోయే ప్రమాదం ఉండదని భవిష్యత్తులో అందరికీ కూడా కేంద్ర ప్రభుత్వం వారు ప్లాస్టిక్ సిలిండర్ నే పంపిణీ చేసే అవకాశాలు త్వరలో వస్తాయని ఆయన తెలియజేశారు.మన ఇంటికి గ్యాస్ ను డెలివరీ చేసిన వెంటనే డెలివరీ బాయ్ తోటి అందులో వాషర్ ఉందా లేదా పరీక్షలు చేయాలని తగు జాగ్రత్తలు తీసుకోవడంద్వారా ఎలాంటి ప్రమాదాలు జరగవు అని ఆయన తెలియజేశారు.ఇదే క్రమంలో పాఠశాలకు చెందినటువంటి ముగ్గురు విద్యార్థులు అడిగినటువంటి అనుమానాలను నివృత్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవిచంద్ర, ఫిజికల్ డైరెక్టర్ పిన్నిక జాహ్నవి ప్రియ, పి ఇ టి రోహిణి లు పర్యవేక్షించారు.





## పొదిలి పురపాలక సంఘం ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు

అగ్నిన్యూస్,పొదిలి(జులై11):పొదిలి పురపాలక సంఘం ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పొదిలి కమీషనర్ కే ఎల్ ఎన్ రెడ్డి తెలిపారు.శుక్రవారం ఉదయంపట్టణంలో జరుగుతున్న పారిశుధ్యపు పనులను పర్యవేక్షించారు.ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి స్మశాన వాటిక మీద ప్రత్యేక దృష్టి పెట్టమని చెప్పినందున పొదిలి పురపాలక సంఘం హిందూ స్మశాన వాటికలో ప్రత్యేక క్లీనింగ్ పనులను చేపట్టడం జరిగింది..స్మశాన వాటికలో పెరిగిపోయిన ముళ్లపొదలు, పిచ్చిమొక్కలను జే సి బి సహాయంతో తొలగించడం, ప్రైవేట్ వ్యక్తుల పేడ దిబ్బలను తొలగించే కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుచున్నది.ప్రైవేట్ వ్యక్తులు స్మశాన వాటికలో వేసిన పేడదిబ్బలను తొలగించమని కమీషనర్ చెప్పిన వెంటనే తొలగించినందులకు కమీషనర్ వారు యజమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేశారు.స్మశాన వాటిక క్లీనింగ్ పనులు చివరి దశకు వచ్చినందున ఎమ్మెల్యేను సంప్రదించి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.బెస్త పాలెం వద్ద వున్న ప్రభుత్వ ఆయుష్మాన్ వైద్యశాల ముందు వున్న ఖాళీ స్థలం లో కొందరు వ్యక్తులు పాడి గేదెలను కట్టివేయడం వలన అపరిశుభ్రంగా వున్న విషయం గమనించడం జరిగిందనీ, అలాగే సదరు గేదెల యజమాని పేడ దిబ్బలను స్మశాన వాటిక లో వేయడం కూడా జరుగుతున్నది. గేదెల యజమానికి మూడు రోజులలోపు గేదెలను ఆయుష్మాన్ వైద్యశాల వద్దనుండి తరలించదమే కాకుండా పేడ దిబ్బలను కూడా తొలగించాలని కమీషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఎన్జీవో కాలనీ మీదుగా వెళ్లే చిన్న చెరువు వాగును కొంతమంది వ్యక్తులు ఆక్రమించి గోడ నిర్మాణం చేపడుతున్నారని పిర్యాదు అందిన వెంటనే సదరు ప్రాంతమునకు కమీషనర్, సిబ్బంది వెళ్లి అక్రమకట్టడాన్ని నిలుపుదల చేయించడం జరిగిందనీ ఇలా పొదిలి పట్టణం చేరువలో వున్న చిన్న చెరువు, పెద్ద చెరువు సాగు నీటి కాలువలు మన పొదిలి పట్టణం గుండా వెళ్లడం జరుగుచున్నదనీ సదరు పంట పొలాలకు సాగునీరు కోసం ఏర్పాటు చేసిన కాలువలను కొందరు ఆక్రమించి అక్రమ కట్టడములు నిర్మించడం జరిగిందని పంటకాలువలు ఆక్రమించి అడ్డ దిడ్డంగా నిర్మాణాలు చేపట్టడం వలన సహజ సిద్ధంగా వెళ్లే నీటికి అడ్డంకులు ఏర్పడడమే గాక పొదిలి పురపాలక సంఘం వారు చేపట్టబోయే డ్రైనేజ్ నీరు పోవుటకు ఔట్ లెట్ లేకపోవడం వలన అనేక ప్రాంతములలో డ్రైనేజ్ వాటర్ అలాగే ఆగిపోయి మురికి నీటి కుంటలను తలపిస్తున్నాయి. అంతే గాక ఈ మురికి నీటి గుంటలను పందులు శాశ్వత ఆవాసాలుగా ఏర్పరచు కున్నాయనీ దోమల అభివృద్ధికి, దుర్గంధానికి ప్రధాన కారణమౌతున్నాయి.ఒంగోలు వెళ్లే ప్రధాన రోడ్డు ప్రక్కనే వున్న బృందావన్ అపార్ట్మెంట్ వారి డ్రైనేజ్ వాటర్ వెళ్ళుటకు ఔట్ లెట్ లేక పోవడం వలన సదరు అపార్ట్మెంట్ మెంట్ వారి డ్రైనేజ్ వాటర్ ప్రక్కనే వున్న ఖాళీ స్థలంలోకి వెళ్లి నిలువ వున్నందున పెద్ద మురికి నీటి గుంట ఏర్పడటం జరిగింది.దీనికి కారణం పొదిలి పట్టణం లో వుండే కాలువలన్నీ ఆక్రమించడం వలన ఔట్ లెట్ లేక ఈ పరిస్థితి దాపురించింది.వీటి మీద ఇరిగేషన్ శాఖ వారు ప్రత్యేక దృష్టి సారిస్తే అప్పుడు ఈ అక్రమదారులందరిపై చర్యలు తీసుకోవడం సులభమౌతుంది. రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ వారితో చర్చించి వారి సహకారం తో సర్వే చేయించిన తర్వాత తదుపరి కార్యాచరణ చేపట్టడం జరుగును. అలాగే కొంతమంది వ్యక్తులు పొదిలి పురపాలక సంఘం స్థలాలను దొడ్డి దారిన ఆక్రమించి దుకాణాలు, భవనాలు నిర్మించి అద్దెలకు ఇచ్చి లక్షలకు లక్షలు గడిస్తూ పురపాలక సంఘం ఆదాయానికి గండి కొట్టడం జరుగుచున్నది. ఇది ఏమాత్రం ఉపేక్షించ దగ్గ విషయం కాదు...పురపాలక సంఘం నిధుల కొరతతో కొట్టు మిట్టాడుతుంటే అక్రమార్కులు లక్షలకు లక్షలు గడిస్తున్నారు....కొన్ని సంవత్సరాలనుండి పూరపాలక సంఘం ఆస్తులను అన్యా క్రాంతం చేసి ఇప్పటి వరకు తిన్నది చాలు...ఇప్పటి కైనా పొదిలి పట్టణ ప్రజలపై దయ వుంచి పురపాలక సంఘం స్థలాలను ఆక్రమించి భవనాలు, దుకాణాలు ఎవరైతే నిర్మించారో వారే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పొదిలి పురపాక సంఘానికి అప్పగించిన యడల వారి పై భవిష్యత్తులో ఎటువంటి చర్యలు ఉండవని తెలియ చేస్తున్నామనీ అన్నారు. మీ నుండి మాకు స్పందన రాక పోతే చట్టము ముందు దోషులుగా నిలబెట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఇప్పటికే పొదిలి పురపాలక సంఘం వారు అనేక పర్యాయాలు ప్రెస్ ద్వారా, మౌఖికంగా అక్రమ నీటి కనెక్షన్స్ దారులకు డిపాజిట్ చెల్లించి రెగ్యులరైజ్ చేసుకొమ్మని విన్నవించడం జరిగిందనీ, కానీ ఇంత వరకు ఒక్కరు కూడా ట్యాప్ కనెక్షన్ కి డిపాజిట్ చెల్లించకపోవడం దురదృష్ట కరం.... త్వరలోనే అక్రమ ట్యాప్ కనెక్షన్స్ తొలగించడం జరుగునని తెలిపారు.ఇస్లాం పేట్ కాలనీలో త్రాగునీటి ఎద్దడి వున్నదని ప్రజల నుండి పిర్యాదు అందిన వెంటనే కమీషనర్, సిబ్బంది ఇస్లాం పేట్ కు వెళ్లి ప్రజలకు అందిస్తున్న త్రాగునీటి సరఫరాను పరిశీలించడం జరిగినది టెయిల్ ఎండ్ ఏరియాలో వున్న పబ్లిక్ ట్యాపులకు నీరు సరిగా అందలేదన్నది గమనించి ఆర్డబ్ల్యూఎస్ వారితో మాట్లాడి అరగంట ఎక్కువగా నీటి సప్లై ఇవ్వడం జరిగినది. బుచ్చనపాలెం, బుచ్చనపాలెం బిసి కాలని, కొత్తపాలెం వెళ్ళు రోడ్డు ను ఆక్రమించి వేసిన దిబ్బలు, కంప చెట్లను జేసిబి సహాయం తో తొలగించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీ రావు పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎయిర్ టెల్ ఆధ్వర్యంలో శాటిలైట్ లాంచ్ అవేర్నెస్ ప్రోగ్రాం




అగ్ని న్యూస్,మార్కాపురం(జూలై 11): పట్టణంలో ఎయిర్టెల్ డిస్ట్రిబ్యూటర్ వారి ఆధ్వర్యంలో ఎయిర్టెల్ రిటైలర్స్ కి ఎయిర్టెల్ స్పమ్ 2.0 ఐదు శాటిలైట్స్ లాంచ్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది అందులో భాగంగా మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, రిటైలర్స్ కి సైబర్ నేరాలపై అవగాహన కల్పించి అలాగే ప్రజలను గుర్తించి సిమ్ కార్డులు అమ్మ వలసిందిగా అలాగే అపరిచిత వ్యక్తులు సిమ్ కార్డులు కొనుగోలుకు వస్తే వారిపై జాగ్రత్త చర్యలు తీసుకొని అలాగే పోలీస్ వారి దృష్టికి తీసుకు రావలసిందిగా ఎయిర్టెల్ రిటైలర్స్ కి తెలియపరిచారు. సబ్ ఇన్స్పెక్టర్ సైదు బాబు, సాంకేతిక పరిజ్ఞానం తో చేస్తున్న నేరాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎయిర్టెల్ జెడ్ ఎమ్, బి.యం, ఎయిర్టెల్ డిస్ట్రిబ్యూటర్ ఎయిర్టెల్ రిటైలర్సు పాల్గొన్నారు.






# మెట్టు కే మండల టిడిపి అధ్యక్ష పీఠం....!

**మొదటి పేజి తరువాయి ...**

నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కనీసం 20 మందినీ పేర్లు పెట్టి పిలవగల సమర్ధుడు ఆయన. అలాంటిది మండల అధ్యక్షులు పదవిని ఎవరికి ఇవ్వాలో ఆయనకు తెలియని విషయం కాదు. విషయానికొస్తే రెడ్డి ప్రాబల్యం ఎక్కువగా ఉన్న పెద్దారవీడు మండలంలో ఏ పార్టీ అయినా రెడ్డి సామాజిక వర్గ నేత నే మండల అధ్యక్షుడిగా ఎన్నుకోవాల్సిన పరిస్థితి. మండలంలో వైసిపి గాలి బలంగా ఉన్న నేపథ్యంలో వచ్చే పంచాయతీ ఎలక్షన్ లోటిడిపి పార్టీ నీ అన్ని విధాల ముందుకు తీసుకోపోగల నేతను మండల అధ్యక్షుడిగా ఎన్నుకోవాల్సిన ఆవశ్యకత నియోజకవర్గ ఇన్చార్జిగా గూడూరి ఎరిక్షన్ బాబు పే ఉంది. మెట్టు శ్రీనివాసరెడ్డి మండల టిడిపి అధ్యక్షులు గా బాధ్యత తీసుకున్న తర్వాత మండలంలో వైసిపి ప్రాబల్యం చాలావరకు తగ్గించారనడంలో అతిశయోక్తి లేదు.గత 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సురేష్ కి 7 వేల 600 చిలుకు మెజార్టీ వచ్చిన విషయం తెలిసినదే.. మెట్టు మండల టిడిపి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత 2024 సార్వత్రిక ఎన్నికలలో తాటిపర్తి చంద్రశేఖర్ కు మండలంలో 2వేల 400 చిలుకు మెజార్టీ గా తగ్గించారు అంటే ఆయనకు కార్యకర్తలతో ఉండే సత్సంబంధాలే కారణం అని చెప్పవచ్చును. టిడిపి పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీ కోసం కష్టపడి పనిచేయడమే కాకుండా దేవరాజు గట్టు గ్రామంలో తన సతీమణి మెట్టు లక్ష్మీదేవిని సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించు కోవడం ఆయన సామర్థ్యం అని చెప్పవచ్చును. పార్టీ అధికారం లేకపోయినా గట్టిగా నిలబడి పార్టీకి అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తూ అందరివాడు అనే పేరు తెచ్చుకున్న మెట్టు శ్రీనివాసరెడ్డి నే మరల టిడిపి అధ్యక్షుడిగా ఎన్నుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది అని రాజకీయ పరిశీలకుల భావన. వివాదాలకు దూరంగా ఉంటూ అందరితో కలవడిగా ఉండే మనసత్వం గల మెట్టు శ్రీనివాసుల రెడ్డి కే మండల టిడిపి అధ్యక్షుడు పదవి ఇవ్వాలని టిడిపి కార్యకర్తల ఆకాంక్ష... కానీ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు మనసులో ఎవరున్నారో వచ్చే నెల వరకు వేచి చూడాలి మరి..







ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)